



# కరెంటు ఉండాలంటే 'కారు' రావాలె..

- 'మూడు గంటల' కాంగ్రెస్ వద్దు
- 24 గంటల కరెంటిచ్చే బీఆర్ఎస్సే ముద్దు
- కాంగ్రెస్‌ను రానివ్వొద్దని స్పష్టం చేస్తున్న అన్నదాతలు

## ధరణి పోతే రైతులకు తిప్పలే..



భూములకు రక్షణ కల్పించింది కేసీఆర్ సర్కారే. రికార్డులన్నీ పక్కాగా, పకడ్బందీగా నమోదు చేసి పెంట్టింన్రు. మనకు తెల్వకుండా గుంట భూమి కూడా వేరేవారి పేరిట బదిలీ కావడం లేదు. గతంలో దళారులు, అధికారులు కలిసి ఒకే భూమిని ఇద్దరు.. ముగ్గురి పేరిట రిజిస్ట్రేషన్ చేసేవారు. రైతుల మధ్య తగాదాలు సృష్టించేవారు. అలాంటి సమ్యలు ఇప్పటికీ తెగడం లేదు. అధికారుల చేతుల్లో ఉన్న భూములకు సబంధించిన సమస్యలు ఇప్పటికీ కోర్టులో పెండింగ్ ఉన్నాయి. రికార్డులను తారుమారు చేయడం ద్వారా రైతుకు అనాయ్యం జరుగుతుంది. ధరణిని తీసేస్తే రైతులకు చాలా తిప్పలు. మన భూములు ఉండాలంటే బీఆర్ఎస్ సర్కారే ఉండాలి.

-జంగబోయిన నర్సింహులు, రైతు, పెద్దమల్లారెడ్డి

## మూడు గంటల కరెంట్ సాలది...



కాంగ్రెసోళ్లు మూడు గంటల కరెంట్ ఇస్తమని గొప్పలు చెబుతుండ్రు. వాళ్లంటున్న మూడు గంటల కరెంట్‌తో మూడు గుంటలు కుడా పారదు. ఎవుసం చేసేటోళ్లం మాకు తెల్వదా.. కరెంట్ ఎంతస్తే ఎంత పొలం పార్తదో. ఎవుసం జేసేటోనికి అంతా తెలుసు. కాంగ్రెసోళ్లు అన్నట్లు మూడు గంటల కరెంట్ సాలదు. 50 ఏండ్లు పరిపాలన చేసినా ఇంకా వాళ్లకు అర్థమైతలేదు. మూడు గంటల కరెంట్ ఇచ్చి, 10 హెచ్‌పీ మోటర్లు కొనాలంటే చాలా ఖర్చు అవుతుందంట. ఆ పైసలు ఎక్కడి నుంచి తేవాలి. ఇప్పుడు సీఎం కేసీఆర్ పాలనలో 24 గంటల కరెంట్ ఇస్తుండు. నాణ్యమైన కరెంట్ ఇవ్వడంతో ఏ మోటరు రిపేరుకు పోతలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ కరెంట్ బాధలు తప్పవు.

-మర్రి రాజిరెడ్డి, బస్వన్నపల్లి, రాజంపేట్ మండలం

## రైతుల బతుకు ఆగమే..



మాచారెడ్డి: కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు కూడా సరిగ్గా కరెంట్ ఇవ్వలేదు. దీంతో బోర్‌మోటర్ల వద్ద పడికాపులు కాసేవాళ్లం. బీఆర్ఎస్ సర్కార్ వచ్చిన తర్వాత 24 గంటలు కరెంట్ ఇస్తున్నారు. కాంగ్రెస్ వాళ్లు మూడు గంటల కరెంట్, 10హెచ్‌పీ మోటర్ అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మా రైతుల బతుకులు ఆగమవుతాయి. ఆ కాంగ్రెసోళ్లను రానిచ్చేది లేదు. వాళ్లిచ్చే కరెంటు వద్దు..వాళ్ల మోటర్లు వద్దు. కాంగ్రెస్ నాయకుల్లారా.. సంతోషంగా బతుకుతున్న రైతుల జీవితాలతో ఆడుకోకండి.

బూస దేవరాజు, లచ్చాపేట, మాచారెడ్డి మండలం

ధరణి

## రైతుల బతుకులు ఆగం చేసే కుట్ర..

కాంగ్రెస్ పాలనలో పంటలకు నీళ్లు పెట్టేందుకు కరెంట్ ఎప్పుడోస్తుందో తెలియక అరి గోస పడ్డం. పంటను కాపాడుకునేందుకు ఎన్ని బాధలువడ్డమో మాకు తెలుసు. ప్రస్తుతం సీఎం కేసీఆర్ ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇస్తున్నది. రెండు పంటలకు సరిపడా నీరు అందింతున్నది. రైతుల బాధలు తెలిసిన వ్యక్తి కాబట్టే సీఎం కేసీఆర్ 24 గంటల కరెంట్ ఇస్తుండు. కాంగ్రెసోళ్లు 3 గంటల కరెంట్ చాలంటే పంటలు పండుతయా? రైతు అగం కావాలనే 10 హెచ్‌పీ మోటరు పెట్టుకొమంటున్నరు. కాంగెసోళ్లు మళ్లీ రైతులను ఇబ్బందిపెట్టడం కాకపొతే ఇంకేంటి? రైతులు బరాబర్ బీఆర్ఎస్‌కే మద్దతుగా నిలుస్తరు.

-సామ సంతోష్ రెడ్డి, బస్వన్నపల్లి



## ధరణి ఉంటెనే మన భూములుంటయ్..



ధరణిని తీసేస్తే రెవెన్యూ వ్యవస్థ మొత్తం మళ్లీ ఆగమైపోతుంది. సీఎం కేసీఆర్ సారు మూలంగనే రుపాయి ఖర్చు లేకుండా పట్టదారు పాస్ పుస్తకాలు వస్తున్నాయి. కాంగ్రెస్ పాలనతో పటేండ్లు, పట్వారీ వ్యవస్థ ఉన్నప్పుడు భూమి పట్టాలు చేసుకోవాలంటే తప్పకుండా లంచాలు ఇవ్వాల్సి వచ్చేది. ఎప్పుడైతే బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తెచ్చిందో అప్పటి నుంచే రైతులు ఊపిరి పీల్చుకున్నరు. భూమిని అమ్మాలన్నా, కొనాలన్నా.. మీ సేవలో దరఖాస్తు చేసుకుంటే చాలు. అర్ధగంట లోపే అధికారులు రుపాయి తీసుకోకుండా పట్టా చేసి ఇస్తున్నారు. కాంగ్రెస్ హయాంలో పైసలు చేతిలో పెట్టకుంటే ఏ పనీ ముట్టకపోయేది. ధరణి ఉంటెనే మన భూములు ఉంటయ్.. కాంగ్రెస్ వచ్చిందటే భరోసా ఉండది. చాలా జాగ్రత్తగా ఉండాలె.

-బాబు, రైతు బస్వాపూర్, భిక్కనూరు మండలం

## మూడు గంటల కరెంటు ఎట్లా సరిపోతది?



భిక్కనూరు: మూడు గంటల కరెంటుతో ఎవుసం చేయలేం. కాంగ్రెస్ అధికారంలో ఉన్నన్ని రోజులు రైతుల బతుకులు చీకట్లోనే ఉన్నాయి. సీఎం కేసీఆర్ వచ్చాకనే బాగుపడ్డరు. 24 గంటల కరెంటు ఇవ్వడంతో సంతోషంగా పంటలు పండిస్తున్నం. ఎప్పుడు కావాలంటే అప్పుడు పొలాలకు నీళ్లు పెట్టుకుంటున్నాం. కాంగ్రెస్ 3 గంటల కరెంటు ఇస్తే ఒక్క మడి కూడా నీళ్లు పారవు. వ్యవసాయం వదిలిపెట్టుకోవాల్సిందే. అప్పటి కరెంటు కష్టాలు మళ్లీ రావొద్దు. రాత్రి పూట పొలాల వద్ద జాగారాలు చేశాం. గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెసోళ్ల మాటలు వింటే మళ్లీ కష్టాలు మొదలైనట్టే. పొలాలు బీడు పెట్టుకోవాల్సిందే. కాంగ్రెస్ పార్టీని ఎవరూ నమ్మరు. మళ్లీ కేసీఆర్ మూడో సారి సీఎం కావడం ఖాయం.

-టప్పు ఎల్లం, పెద్దమల్లారెడ్డి, భిక్కనూరు మండలం

## ఎవుసం బందు వెట్టుకోవాలె..



వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ ఇస్తే వేసిన పంటలు ఎండుతాయి. పంటలు పండించలేక నష్టపోతాం. అప్పులబారిన పడడం ఖాయం. దీనికన్నా ఎవుసం బందు వెట్టుకోవడం మంచిది. కాంగ్రెసోళ్లు ఏసీ రూముల్లో కూసోని మస్తు మాట్లాడుతుండ్రు రేవంత్‌రెడ్డి చెప్పినట్లు 10హెచ్‌పీ మోటర్లతో వ్యవసాయం చేయడం సాధ్యం కాదు. ఆ మోటర్ పెట్టుకుంటే ఒక్కసారిగా ఫుల్ నీళ్లు పోసి.. ఆ తర్వాత చుక్క నీరు కూడా రాదు. నీళ్లు రాకపోతే మోటరు కరాబైతది. రిపేర్లకు పైసలు పెట్టాల్సి వస్తది. ఇదంతా చేస్తే పంట పండదు.. పెట్టుబడి కూడా రాదు. రైతులను ముంచాలని చూస్తున్న కాంగ్రెసోళ్ల మాటలు నమ్మం. పంటలు పండేలా కరెంటు ఇస్తున్న కేసీఆర్‌నే మళ్లీ గెలిపిస్తం.

-బుడ్డ ఎల్లయ్య, రైతు పెద్దమల్లారెడ్డి, భిక్కనూరు మండలం

## 10హెచ్‌పీ మోటరు కొనలేం..



రాజంపేట్: కాంగ్రెసోళ్లు రైతులను ఆగం చేయాలని చూస్తున్నారు. వ్యవసాయానికి 3గంటల కరెంటు ఇస్తే పంటలకు నీరు అందక ఎండిపోతాయ్. తెలంగాణ రాక ముందు కాంగ్రెసోళ్లు ఇట్లనే చేసింన్రు. అర్ధరాత్రి కరెంటు ఇస్తే అదే రాత్రి పొలానికి వెళ్లి బోర్లు చాలు పెట్టేవాళ్లం. అది కూడా గంట, రెండు గంటలు ఇస్తే మస్తు అయితుండె. ఇప్పుడు మళ్లీ అదే రీతిలో మూడు గంటలు ఇస్తమని చెబుతుండ్రు. గదేదో 10హెచ్‌పీ మోటరు పెట్టుకోవాలని అంటుండ్రు. ఆ మోటరును మేం కొనలేం. అంత ఖర్చు పెట్టి కొన్న మోటరు కరాబైతే రిపేర్లు కాంగ్రెసోళ్లు వచ్చి చేయిస్తారా చెప్పాలి. చాలా ఏండ్లు కాంగ్రెసోళ్ల పాలనలో మేం పడ్డ తిప్పలు సాలు. కాంగ్రెస్‌కు ఓటు వెయ్యం. కష్టాలను కొనితెచ్చుకోం. రైతులను రాజుగా చేస్తున్న సీఎం కేసీఆర్‌కు, బీఆర్ఎస్‌కు అండగా నిలబడి మరోసారి అధికారం ఇస్తాం.

-మైలారం మల్లయ్య, పెద్దాయిపల్లి, రాజంపేట మండలం